డ్రైవ్ చేస్తున్న నిశా తలతిప్పింది. "ఎ స" అంది.

కారు మెల్లగా పోతోంది.

"మన పేరు గోడల కెక్కేలా ఉంది!" క్షణం మౌనం తర్వాత గుటకమింగుతూ అన్నాడు సారథి.

ఈలోగా వాళ్ళు అంతగా తిరిగారు! అది 'ఆ' రాత్రి వారిద్దరూ నిద్రలకు దూరమైన దాని ఫలితం. నిశా హాయిగా నవ్వింది.

"ఎక్సనివ్!" ఆమె కళ్ళలో కాంతి!!

×× ×× ××

సారా దుకాణం కళకళలాడుతోంది.

కబాబు నోదాన్ని నోట్లో పెట్టుకుని లొట్టవేసి తిరిగి పేపర్లోకి తలదూర్చాడు నాగేంద్రం. మనిష నేవాడు ఇంతకంటే దరిద్రంగా ఉండడు అనే

# ఆళ్ళ వెంకట మంగపతి రావు



టంత దరిద్రంగా ఉందతని వాలకం. వంచె ఎగ్గట్టి ఓ గుంజ నానుకుని బల్లమీద గొంతుక్కూర్చున్నాడతను.

"లంజికొడుకు-ఆడిన్నరికేత్తానంతే!" మయూలు రణగొణ ధ్వనులను దాటి గట్టిగా అరిచాడెవడో నిషా నషాళాని కంటడంతో.

"ఊరుకో-ఊరుకో-" ఊరడించాడు-అప్పుడే తాగడం మొదలు పెట్టిన మరోడు ఉద్రేకంగా లేవబోతున్న వాడిని.

వాళ్ళిద్దర్నీ చూసి చిద్విలాసంగా నవ్వుకున్నాడు టేకాఫ్ స్టేజిలో మధ్యస్తంగా ఉన్న యింకోడు. అన లిదేమీ పట్టకుండా ఏదో గొణుక్కుంటూ చాలామంది ఎవడి మూసాన వాడున్నాడు.

నిండుగా ఉన్న సీసాలు క్షణాల్లో ఖాళీగా మారిపోతున్నాయి. వచ్చేవాళ్ళు వస్తూంటే, పోయే వాళ్ళు పోతున్నారు.

"ఛీ! నీయవ్వ! అసలు నూసే లేదేంది!" మానభంగం వార్తలు, మర్డర్ కేసులకోసం వివరీతంగా గాలిస్తున్నాడు నాగేంద్రం, పేజీనించి పేజీ తిప్పుతూ. చివరికో చిన్న వార్త అతన్నాకర్షించింది...

"అమ్మ నియమ్మ! సారాలో కూడా కల్తీయేనంట." చిరాగ్గా పేపరు విసిరి కొట్టాడు. "అందొ నాయాల్ది! ఎంత్తాగినా ఆ ఊ... ఊఁపేవీ రాడవేలేదు" అన్నాడు ఊగుతూ నుంచుని.

అందరూ అతని వైపు తిరిగారు.

అతను మాత్రం ఎవరివంకా తిరిగే ప్రయత్నం చేయకుండా "థూ" అని వుమ్మేసి తూలుకుంటూ వెళ్ళిపోయాడు.

టేకాఫ్ స్టేజిలో ఉన్న పరమాత్మ నాగేంద్రం విసిరికొట్టిన పేప రందుకుంటే 'నలుగురి దుర్మరణం' అని కూడా కన్పించేసరికి కంగారులో సీసా వగులగొట్టేసుకున్నాడు.

×× ×× ××

"ఇప్పుడు మనమెక్కడికి పోతున్నామో తెలుసా?" నిశా అడిగింది కారు హొటల్ బంజారా వైపు తిప్పుతూ.

సారథి లేదన్నట్టు తలూపాడు.

"బంజారాకు..."

"స్టార్ హొటల్ కదూ!"

"యా! బహుశా నీ జీవితంలో నువ్వెప్పుడూ వెళ్ళగలనని ఊహించి ఉండవ్." అంటూంటే నిశా కళ్ళలో కాంతి!!

సారథి ముఖంలో రక్తం కరువైంది.

పార్కింగ్ లాట్‌లో కారాగింది.

పక్కనించి మరో కారువైపు వెళ్తున్న ఓ వ్యక్తిని చూసి హుషారుగా చెయ్యూపుతూ, "హాయ్ డాడ్!" అంది నిశా. ఆ మనిషి వులిలా వున్నాడు.

సారథికి నోరు చేదుగా మారింది.

×× ×× ××

లోనికి రాబోతున్న సారథిని నాగేంద్రం పలకరించాడు. "ఏరోయ్! ఎలిసిపోయిన మట్టిగోడలా వుండేవోడివి... కొత్త ఎల్ల పడుతూందే ఈ మజ్జిన?"

సారథికి అర్థమైంది.

నిశాతో పరిచయం రోజురోజుకి పెరుగుతున్న రీతిగానే అతనిలో ఏదో అసంతృప్తీ పెరుగుతోంది. నిశాని చూస్తే ఏమీ అనని వ్యక్తులే, తను కన్పిస్తే నొసలతో ఎందుకు వెక్కిరిస్తారో అతనికి అర్థం కాదు.

ఈరోజు ఏ కొడుకూ తండ్రినించి ఊహించని రీతిలో నాగేంద్రం అతన్ని పలకరిస్తున్నాడు. సారథి మాట్లాడకుండా లోనకువచ్చి షర్టు విప్పి కొయ్య దండెంపై వేసి లుంగీ అందుకున్నాడు.

కొడుకు బదులివ్వక పోవడంతో నాగేంద్రం తిరిగి అన్నాడు. "ఎవురో రావఁచిలకని పట్టావట!"

సారథి కోపాన్ని వళ్ళ బిగువన నిగ్రహించుకున్నాడు. మౌనంగా పాంటు విడిచి లుంగీకి మారాడు. గదంతా మసగ్గా ఉండడంతో స్విచ్ వేశాడు. బల్బు వెలిగింది.

"ఏవిరోయ్! బదు ల్చెవ్వవ్? మాతో మాట్టాడగూడనంతటి పెద్దోడివైపోయావేంటి అప్పుడె-అఁ? హిహిహ్హి!" అంటూ పగలబడి నవ్వసాగాడు నాగేంద్రం.

అతని వంక తిరస్కార భావంతో చూసి బయటికి నడిచాడు సారథి. ఇంకా వెనకాల ఏదో అంటూనే ఉన్నాడు నాగేంద్రం. మౌనంగా పెరట్లో నులకమంచం మీద కూర్చుని అమ్మకానికి సన్నజాజులు కడుతూన్న అమ్మ ఒడిలో తలపెట్టుకుని పడుకుని ఊపిరిపీల్చుకున్నాడు సారథి.

"ఏరా, చిన్నా! ఏదోలా ఉన్నావ్?" పూలు కట్టడం ఓ క్షణం ఆపి సారథి నుదటిమీద జుట్టుని వేళ్ళతో తోస్తూ అడిగింది రాజేశ్వరి.

సర్వం మరచిపోయి ప్రశాంతంగా అయింది సారథి మనస్సు ఆ స్పర్శతో. "ఏం లేదమ్మా! బాగానే వున్నానే!" జవాబు చెప్పాడు.

"పిచ్చి తండ్రీ! ఎండలో తిరిగి తిరిగి ఎలా అయిపోయావో చూడు." పైట చెంగుతో ముఖమంతా అద్ది, తిరిగి మాల కట్టడానికి పూలందుంకుంది.

తాను ఎండలో తిరగలేదనీ, మనుమల ప్రవర్తన అనీ అమ్మకు చెప్పాలన్పించింది సారథికి. కాని చెప్పలేకపోయాడు.

"ఇంకెంత కాలం ఇలా పూలు కడతావమ్మా! మానేయరాదు!" అన్నాడు.

"ఇంకెంత కాలం లేరా, చిన్నా! వెంకన్న దయతో నీ బియే పూర్తయి గవర్నమెంట్ నౌఖరీ అయితే కట్టినన్నీ రోజులు కట్టను" అని, "ఆ రోజు కోసమే నేనూ చూస్తూంట" అంది ఎగశ్వాస మధ్య.

"అది సరేనమ్మా! ఆ మనిషి ఊరికే తాగి తందనా లాడకపోతే తనూ ఏదైనా చెయ్యచ్చుగా! అక్కడ కూర్చుని ఊరికే వెధవ్వాగుడు..." చివరి మాటలు గొణిగాడు తండ్రి నుద్దేశించి అంటూన్న సారథి.

"అయ్యో అలా అనకు, నాయనా!" నొచ్చుకుంది రాజేశ్వరి. "ఎంత చెడినా ఆయన నీకు

తండ్రి. ఏదో ఈ పసుపు కుంకా లిలా పదికాలాల పాటు చల్లగా ఉండనియ్యి చాలు" అంది.

"ఎందుకమ్మా! ఇలాంటి మనిషి ఉండి మాత్రం ఏం లాభం. కట్టుకున్నదానివి నీకు ఏనాడు సుఖం మిగిలింది? కానీ సంపాదించక పోతే పోనీ నానా కష్టాలూ పడి నువ్వు సంపాది స్తే నీ మీదపడి తింటాడా? ట్యూషన్ కుర్రాళ్ళిచ్చిన పదీ పరకా నా జేబులోంచి మాయం చే సేస్తాడా? పోనీ అడుగుదా మన్నా ఏం అడిగేది? ఎలా అడిగేది?"

"పోనిలే, చిన్నా, ఊరుకో!" రాజేశ్వరి ఊరడిస్తుం డగానే ఎప్పుడు వచ్చాడో గాని, "ఏంరోయ్! అమ్మా కొడుకులు కల్సి ఏంటి ప్లాన్స్ ఏ సేత్తన్నా రు? - బిల్డింగ్స్ ఎట్టా కట్టేసుకోవాల్నా! హిహిహ్హి" అంటూ మంచం పక్కనే తేలాడు నాగేంద్రం.

సారథి రెప్పలెత్తి తల్లి ముఖంలోకి చూశాడు.

రాజేశ్వరి భావరహితంగా ఉంది.

నాగేంద్రం మంచానికి మరింత దగ్గరగా వచ్చా డు. "ఏందిరా-అమ్మొళ్ళో తలెట్టుకు పడుకున్నా వ్? ఓసోసి... రేపా సిలకొళ్ళో ఎలా పడుకో వాలో ప్రేక్టీసా?" ఇంకా ఏమనేవాడో మరి-

క్షణం తేడాలో నాగేంద్రం చెంపలు రెండూ పేలిపోయాయి.

దిగ్గున లేచినుంచుంది రాజేశ్వరి. ఒళ్ళోని పూలన్నీ జలజలా సారథి పాదాలపై రాలాయి. నాగేంద్రం వెళ్ళి అల్లంత దూరాన పడ్డాడు.

×× ×× ××

సరిగ్గా అదే సమయానికి...

"అడ్వెంచర్, డాడీ, అడ్వెంచర్!" నిశా ఉత్సా హంగా వాదిస్తోంది. "నేను లవ్‌మేరేజ్ చేసుకుంటా నని నీతో ఎప్పుడో చెప్పాను. నువ్వా ఒప్పుకున్నా వ్."

ఫోర్కూ నైఫూ పక్కన ఉంచి నేప్‌కిన్‌తో అద్దు కున్నా డాయన. "ఎస్, మై బేబి! నేను కాద నడం లేదు. బట్ వాట్ డిస్? ఎవడో పూర్ క్రీచర్నీ!"

"ఎగ్జాట్లీ, డాడీ!" తర్జనితో చెప్పింది. "పూర్ క్రీచర్! సరిగ్గా నా పాయింటూ అదే. మనకు డబ్బుంది. మళ్ళీ నేను మరో డబ్బున్న వాణ్ణే లవ్ చేసి పెళ్ళి చేసుకోడం- సింప్లీ రొటీన్ ఎండ్ రొటీన్.

నో థ్రిల్।

లవ్ మేరేజ్ అంటే క్లాస్ డిఫరెన్స్ ఉండాలి, డాడీ! అంతస్థుల తేడా ఉంటేనే అక్కడ అడ్వెంచ ర్ ఉంది... థ్రిల్ ఉంది!"

"వాట్ థ్రిల్, బేబి!" ఆయన ఏదో చెప్పాబోయా డు.


"సే, డాడీ!" అడ్డొచ్చింది నిశా. "సారథికి కార్లో తిరగడం తెలీదు." ఆమెకి మొదట్లో కారు డోరు లాకయేందుకు, గట్టిగా వే సేందుకు కంగారుపడి న సారథి గుర్తొచ్చాడు.

"స్టార్ హొటల్‌కి పోవడం తెలియదు..."

ఆయన తిరిగి ఫోర్కూ నైఫూ అందుకున్నాడు.

"...ఓ క్లబ్బుకి పోవడం తెలీదు. ఎలాంటి ఫంక్షన్స్‌కి ఎలా అటెండ్ కావాలో తెలిదు. ప్రతి విషయమూ నేను చెబ్తుంటే వింటూ నా వెంటవెం టనే తిరుగుతూ తెల్లముఖం వే సే అతన్ని చూడ్డం ఎంత థ్రిల్లింగ్‌గా ఉంటుందో తెల్సా డాడీ!"

ఆయన నవ్వుకున్నాడు.




"అదే నువ్వు చెప్పినట్టు మన సొసైటీవాణ్ణే చేసుకున్నాననుకో, డాడీ! అతనికి నేను అంతస్థ చూపేదేముంది? నాకీ థ్రిల్ ఎక్కడుంది?"

"ప్చ్... జీవితంతో ఆటలాడకు, బేబి!" చివరగా అన్నా డాయన.

×× ×× ××

ఆకాశంలో చంద్రుడు మసకదీపం వెలిగించా డు.

ఊరంతా మగతనిద్రలోకి జారుకుంటున్నవేళ కుక్కలు మాత్రం యింకా హడావుడిగా ఉన్నాయి.

అరుస్తూన్న కుక్కల మధ్యనించి చేతిలో సీసాతో తూలుకుంటూ వచ్చాడు నాగేంద్రం. "రేయ్! నా కొడకా! త్త-త్తండ్రినే క్కొడ్తావ్‌రా?" అరిచా డు వస్తూనే. అప్పటికే మడతలు పడిపోతున్న నాలుకను మరోగుక్కపోసి తడిపాడు.

చూరుకిందే పడుకుని నిద్రరాక దొర్లుతూన్న సారథి అంతా గమనిస్తూనే ఉన్నాడు. ఎన్నోసార్లు జరిగే తంతు అది. అయితే, ప్రతిసారి ఎవర్నో తిట్టేవాడు ఈసారి కొడుకునే తిడ్తున్నాడు-ఆ సాయంత్రం జరిగిన సంఘటన వల్ల.

గూటి కిటికీ దగ్గర గాజులు గలగల మనడంతో సారథి ప్రాణం విలవిలలాడింది.

అమ్మ!

రోడ్డు మీద జరిగే ఆ తతంగానికి ప్రతిసారీ సిగ్గుతో కుచించుకుపోతూ దిగులునీ, బాధనీ గొంతుకిందే సంవత్సరాలుగా అణగదొక్కేసుకున్న వ్యక్తి.

సారథి బాధగా కళ్ళు మూసుకున్నాడు.

"రేయ్!" అరిచాడు గుమ్మాని కెదురుగా వచ్చి. చుట్టు పక్కల పాకల వాళ్ళంతా పోగవడం మొద లైంది. "త్త-త్తండ్రంటే యేటనుకున్నావ్‌రా? గుళ్ళో ఉంటాడు సూడు... దే...ద్దేవుడు! ఆ నాకొడుకుతో స్సమానంరా! ప్రెచ్చెక్ష-ప్రె...ప్రెచ్చెక్ష దైవోన్నిరా. నన్ను నన్ను కొడతావ్‌రా, పిల్లనాకొడకా!" మధ్య మధ్య గుక్కలు మింగుతూ అరుస్తున్నాడు. "రే య్! నేను శ్రీకుష్టుణ్ని రా! అయ్ బాబో! నిజ వండి, బావూ" సీసా చేతిలో ఉంచుకునే చుట్టూ పోగయిన వాళ్ళకు నమస్కారం చేస్తూ, తూలుతూ తిరిగి తిరిగి చెప్పాడు.

"...నిజవండి. నేన్నాటకాల్లో శ్రీ కుష్ణుడి ఏషం ఏ సే వోణ్ణండి. శ్రీ కుష్ణుడి ఏషవండి... నిజ వండి... చెలియో... చెల్లకో...చెలియె చెల్లకో ఓ ఓ ఓ... " అంటూ పద్యం అందుకున్నాడు సాక్ష్యానిక న్నట్టు. మందు ప్రభావంతో ప్రచండంగా పలికిన రాగంలో కాసేపలా కొట్టుకు పోయి సడెన్‌గా ఆపాడు. "అలాటి నన్ను మా పిల్నా కొడుకు కొట్టాడండి! ఆడికా కావురం ఎందుకో దెల్సా, సార్? తెలీదు! మీకూ తెలీదు! నన్నడగండి నేన్జెప్తాన్, సార్. ఆడు డబ్బున్న ఓ గుంటని పట్టాడు. అదీ కావురం...

కానీ, సార్! నా డేస్‌లో నేనూ కీప్స్‌ని మేంటెన్ చేశా న్సార్!

నిజవండి! ఈ మందు మీన పెమాణం చేసి చెబుతున్నా. నేనూ కీప్స్‌ని మేంటేన్ చేసినాణ్ణే! నేను శ్రీకుష్ణుడిగా ఫేమస్‌గా ఉంటేప్పుడు నచ్చె భావన్నేను కీప్ చేశానండి. ఉంచుకున్న నండి.

కాని లంజె... అది బలిసి దేవుడు లచ్‌మన్రా వు గాడితో కన్పించిం దోపాలి.

అంతే! దా న్నక్కడే నరికేసి పద్నాలుగేళ్ళు జేలు కెళ్ళొచ్చా!

రేయ్! నా కొడకా! పద్నాలుగేళ్ళు జేలు కెళ్ళొ చ్చినోన్రా! నాకు బయవేటిరా! చూస్తా! ఆ గుంటతో నువ్వెట్టా తిరుగుతావో చూస్తా!" అంటూ అరిచి సీసా ఎత్తి నేలకు కొట్టి, అదే విసుర్లో వెళ్ళి పక్కనున్న బురద గుంటలో పడ్డాడు నాగేంద్రం.

కిటికీ దగ్గర "హా!" అన్న ఆదుర్దా సారథి చెవుల పడింది.

కోపాన్ని నిగ్రహించుకుని లేచాడు. జనం తప్పు కున్నారు ముందుకు వస్తున్న అతన్ని చూసి.

ఎడం చేత్తో జుట్టు పట్టుకుని బురద గుంట లోని పిట్ట శరీరాన్ని ఈడ్చి బయట పడేశాడు సారథి. అమ్మకోసం!

## 3

జ్ఞాపకాలను అక్కడ ఆపుతూ సెంట్రీ సారథిని తీసుకు వెళ్ళి ఓ కటకటాల గది దగ్గర వదిలి, తను పక్కగా నిలబడ్డాడు.

కటకటాల అవతల సారథికి నాగేంద్రం కన్పించాడు - దిగాలుగా.

సారథికి ఏమీ అర్థం కాక చుట్టూ ఓ సారి చూసి అడిగాడు - "నిన్ను మళ్ళీ జైల్లో పెట్టారా ?"

నాగేంద్రం వెర్రి వాడిలా చూశాడు సారథిని-"లేదే !"

"అయితే, మరి కటకటాల్లో ఎందుకున్నావ్ ?"

"కటకటాల్లో ఉంది నేను కాదు - నువ్వు. చూసి పోడానికి వచ్చాను."

సారథికి అర్థమయ్యే సరికి రెండు క్షణాలు దొర్లిపోయాయి.

"పర్మిషనెలా సంపాదించావ్?"

"నా కిక్కడ చాలా మంది తెల్సు. ఈ జైల్లోనే నేనింతకు ముందుంది." తటపటాయించి జవాబు చెప్పాడు నాగేంద్రం.

సారథికి గడ్డం దురద పెట్టినట్టనిపించింది. గోక్కుంటూ ఉండి పోయాడు.

నాగేంద్రానికి కొడుకును చూస్తుంటే నెమ్మదిగా కళ్ళల్లో నీళ్ళు తిరగడం మొదలు పెట్టాయి. ముక్కు పుటాలు అదరసాగాయి. పెదవులు వణుకుతూండగా ఇక నిగ్రహించుకోలేక ఘొల్లు మన్నాడు.

"నా దగ్గర ఇప్పుడు డబ్బులుండవ్. అనవసరంగా ఓవర్ యాక్షన్ చేసి ప్రయోజనం లేదు." సారథి చెప్పాడు.

నాగేంద్రం విలవిలలాడి పోయాడు. "ఈ శరీరంలో ఇంకా నటించే శక్తి లేదురా! నీకు ఎలా చెప్పాలో తెలీడం లేదు... రేయ్ చిన్నా! ఎలకల మందు తిని రెండ్రోజుల క్రితం మీ అమ్మ చచ్చిపోయిందిరా!"

సారథి కుప్ప కూలి పోయాడు ఆ మాట వింటూనే.

టప్...

టప్...

టప్...

అతని కళ్ళ వెంట నీళ్ళు ధారాపాతంగా కారిపోతున్నాయి.

×× ×× ××

'ప్రతీ మగాడి ఉన్నతి వెనుకా, పతనం వెనుకా ఓ ఆడది!' సారథి మనసులో అదే విషయం సుళ్ళు తిరుగుతోంది.

తన ఉన్నతి వెనుక కారణం అమ్మ!

తన పతనం వెనుక కారణం నిశా!!

పద్నాలుగేళ్ళు మగ దిక్కు లేని సంసారాన్ని రెక్కలు ముక్కలు చేసుకుని తన మీదే ఎన్నో ఆశలు పెట్టుకుని లాగింది అమ్మ.

నిశాతో తన పరిచయం ఆవిడ ఆశలన్నింటినీ కూల్చి వేసింది.

నిశాకు తన మీద కాదు మనసు.. తన పేదరికంతో ఆడుకోవాలనే కోరిక. ప్రతి విషయంలోనూ తనను చిన్నబుచ్చుతూ ఆమె ఆనందించడమే.

కాని, తను భరించాడు. కారణం - అంతరాంతరాల్లో తనకూ ఎక్కడో డబ్బు మీద ఉన్న వ్యామోహం !

ఫలితం

ఆమె శాడిస్టయితే, తను హంతకుడయ్యాడు.

అపును. తండ్రి చేసిన పనే తనూ చేశాడు. సరిగ్గా అదే పరిస్థితుల్లో... తండ్రి హత్య చేసిన అవే పరిస్థితుల్లో... నిశా మరో వ్యక్తి చేతుల్లో ఉండగా ... కత్తితో...

కాని, మొత్తంగా నష్టపోయిం దెవరు?

అమ్మ!

"అమ్మా! అమ్మా! అమ్మా!" తలను చువ్వల కేసి బాదు కుంటున్నాడు సారథి. తన మీద ఎన్నో ఆశలు పెంచుకుని, కష్టాలు దాటిస్తాడని ఎదురు చూస్తున్న ఆమెకు తను మిగిల్చిందేమిటి?

ఆత్మహత్య! కష్టాల కడలి. ఈదడానికి చేరువౌతున్న ఆఖరు తెప్పా విరిగిపోతే మునకే సుఖమై ..."అమ్మా!" మూ గగా రోదించడం మొదలు పెట్టాడు సారథి.

తండ్రి చేసింది తప్పని ఎన్నోసార్లు నిందించిన తను చివరికి చేసిందేమిటి? తండ్రి జీవితం నించి తను నేర్చుకున్న పాఠం ఏమిటి?

"భగవాన్! నేను తప్పు చేశాను. కాలం వెనక్కి తిరిగితే నే నా పని చేయను. ఆమె నించి దూరంగా వెళ్ళి పోతాను... కాలం వెనక్కి తిరిగితే నే నామె నించి దూరంగా వెళ్ళిపోతాను..." సారథి గొణుక్కుంటున్నాడు.

కానీ - కాలం వెనక్కి తిరగదు.

ముందుకు సాగిపోతూనే ఉంటుంది. ★


ఒకే బిళ్ళ నొప్పిని మాయం చేసే



స్టాపేక్




తలనొప్పి, ఒళ్ళునొప్పి,
ఫ్లూ మరియు
పళ్ళ నొప్పులను
తృటిలో మాయం చేసే
ఉపశమనం కలిగించే
ఏకైక ఫార్ములా
ఒక్క మాత్ర

Adept-M/PP/101/84